**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 66 మంగళవారం, జూన్ 4, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


## సినీ నటి హేమకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



### జేఎంఎఫ్‌సీ కోర్టు జడ్జి ఎదుట హాజరుపరిచిన సీసీబీ
### అంతకుముందు, రేవ్ పార్టీపై వివిధ కోణాల్లో విచారణ
### తనపై తప్పుడు ప్రచారం చేశారంటూ మీడియాపై ఆగ్రహం

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో అరెస్టైన సినీ నటి హేమకు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని విధించింది. సీసీబీ పోలీసులు ఆమెను బెంగళూరు శివారు ప్రాంతం అనేకల్ లోని జేఎంఎఫ్‌సీ కోర్టు జడ్జి ఏఎస్ సల్మా ఎదుట హాజరుపరిచారు. జడ్జి ఆమెకు జ్యుడీషియల్ కస్టడీని విధించారు. అంతకుముందు రేవ్ పార్టీ గురించి సీసీబీ పోలీసులు ఆమెను వేర్వేరు కోణాల్లో విచారించారు. ఐదుగురితో కలిసి హేమ రేవ్ పార్టీ నిర్వహించినట్లు గుర్తించారు. ఆ తర్వాత అరెస్ట్ చేసినట్లు ప్రకటించి, జడ్జి ఎదుట హాజరుపరిచారు. వైద్య పరీక్షల అనంతరం హేమను పోలీసులు బయటకు తీసుకువచ్చిన సమయంలో ఆమె మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై మీడియా తప్పుడు కథనాలు ప్రచురించిందని మండిపడ్డారు. తాను ఎలాంటి తప్పూ చేయలేదన్నారు.

## సంభాషణలు చూపిస్తే... కవిత తనకు గుర్తుకులేదని చెప్పారు: ఈడీ ఛార్జిషీట్‌లో కీలక అంశాలు

### ఈడీ... కోర్టుకు సమర్పించిన సప్లిమెంటరీ ఛార్జిషీట్‌లో కీలక అంశాలు



మద్యం పాలసీ కేసులో ఈడీ తన సప్లిమెంటరీ ఛార్జిషీట్‌లో కీలక అంశాలను వెల్లడించింది. ఈ కేసులో కవితపై పలు అభియోగాలు మోపుతూ కోర్టు ముందు ఛార్జిషీట్‌ను ఉంచింది. కవిత వాంగ్మూలాన్ని కూడా అందులో పేర్కొన్నారు. మద్యం పాలసీ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం జరిగిందని, రూ.192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందన్నారు. రూ.100 కోట్ల ముడుపులను ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చినట్లు అందులో ఆరోపించింది. కవిత మొబైల్ ఫోన్లు, వాట్సాప్ చాట్ వంటి డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేసిందని పేర్కొంది.



## నల్గొండలో వాటర్ ట్యాంకులో మృతదేహం

### అసమర్థ ప్రభుత్వమంటూ కేటీఆర్ ఆగ్రహం

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'నాగార్జునసాగర్ ఉదంతం మరువకముందే నల్లగొండలో మరో ఘోరం' అంటూ వచ్చిన కథనాన్ని రీట్వీట్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని పాతబస్తీ మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులో ఓ మృతదేహం లభ్యమైంది. దాదాపు పదిరోజులుగా ప్రజలు అవే నీళ్లు తాగుతున్నారు. తాగునీటిలో తేడా కనిపించడంతో మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి స్థానికులు వాటర్ ట్యాంకును పరిశీలించగా ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. అంతకుముందు నాగార్జునసాగర్‌లో మంచినీటి ట్యాంకులో 30 కోతులు పడి చనిపోయాయి. నీళ్ల విషయంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

### 17 లోక్ సభ నియోజకవర్గాల్లో బరిలో 525 మంది అభ్యర్థులు
### 120 హాళ్లలో 1855 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు
### పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు తర్వాత ఈవీఎంల లెక్కింపు

తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అంతా సిద్ధమైంది. రేపు ఉదయ 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. తెలంగాణలో 17 లోక్ సభ నియోజకవర్గాలు ఉండగా, 525 మంది బరిలో నిలిచారు. 2.20 కోట్లకు పైగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. 120 హాళ్లలో 1855 టేబుళ్లపై ఓట్లను లెక్కిస్తారు. 2.18 లక్షల పోస్టల్ బ్యాలెట్ ఓట్లను 19 హాళ్లలో 276 టేబుళ్లపై లెక్కిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే అవకాశముంది. ఓట్ల లెక్కింపుకు 10వేల మంది సిబ్బందిని నియమించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రేపు మొత్తం మద్యం దుకాణాలు బంద్ ఉండనున్నాయి. అత్యధికంగా చొప్పదండి, దేవరకొండ, యాకుత్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్లలో 21 రౌండ్లలో, అత్యల్పంగా ఆర్మూరు, భద్రాచలం,




అశ్వారావుపేట సెగ్మెంట్లలో 13 రౌండ్లలో లెక్కిస్తారు. మొదట పోస్టల్ బ్యాలెట్లను, ఆ తర్వాత ఈవీఎం ఓట్లను లెక్కిస్తారు. గెలిచిన అభ్యర్థుల ర్యాలీలను నిషేధించారు.



## జడ్జీల ఫోన్ ట్యాపింగ్‌పై నేడు విచారణ

### వార్తలను సుమోటో పిటిషన్‌గా స్వీకరించిన హైకోర్టు

హైదరాబాద్, జూన్ 3 : కొంతమంది తెలంగాణ పోలీసు అధికారులు రాజకీయ నేతలతోపాటు న్యాయమూర్తుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారంటూ కొన్ని ఇంగ్లిష్, తెలుగు దినపత్రికల్లో వచ్చిన వార్తలను హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ వ్యవహారంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టీ వినోద్‌కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ జరుపనుంది. ఎస్ఐబీ చీఫ్ టీ ప్రభాకర్‌రావు పర్యవేక్షణలో మేకల తిరుపతన్న, డీ ప్రణీత్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ జీ రాధాకిషన్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడినట్టుగా కేసులు నమోదయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే శరత్ ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేసినట్టు ఎస్ఐబీలో ఏఎస్పీగా పనిచేసిన భుజంగరావు పోలీసుల దర్యాప్తులో అంగీకరించినట్టు వార్తలు వచ్చాయి. ఈ వార్తలను హైకోర్టు పరిశీలించిన తర్వాత పిటిషన్‌గా స్వీకరించి విచారణకు నిర్ణయించింది.

## కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

### వైసీపీ శ్రేణులకు సజ్జల పిలుపు



కౌంటింగ్ సమయంలో వైసీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. తాడేపల్లి పార్టీ కార్యాలయం నుంచి వైఎస్సార్సీపీ కౌంటింగ్ ఏజెంట్లకు జూమ్ మీటింగ్‌లో జరుగుతున్న శిక్షణాతరగతుల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో డ్రామాలు ఆడటంలో టీడీపీ అధినేత చంద్రబాబు సిద్ధహస్తులని విమర్శించారు. కౌంటింగ్ సమయంలో ప్రత్యర్థులు కుట్రలకు తెరతీస్తారు కాబట్టి మనవాళ్లు ఎక్కడ సమయమనం కోల్పోవద్దని సూచించారు. ఏదైనా తప్పు జరిగితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని.. ప్రతీక్షణం అప్రమత్తంగా ఉండాలని వైసీపీ శ్రేణులకు సజ్జల సూచించారు. ఏపీలో మాత్రమే పోస్టల్ బ్యాలెట్‌పై కొత్త నిబంధన పెట్టారని అన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని ఆరోపించారు. పోస్టల్ బ్యాలెట్లపై ఉన్న అధికారి సంతకం విషయంలో అనుమానం ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రత్యర్థులు రెచ్చగొట్టి మీ ఫోకస్ దెబ్బతీసేలా వ్యవహరిస్తారని.. అలాంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎగ్జిట్ పోల్స్‌లో జాతీయ సర్వేలు పొంతన లేని అంకెలు ఇచ్చాయని సజ్జల అభిప్రాయపడ్డారు. లోకల్ సర్వేలను చూస్తే ట్రెండ్ ఎలా ఉందో అర్థమవుతుందని అన్నారు. ఎన్నికల్లో కచ్చితంగా మనమే గెలుస్తున్నామని సజ్జల ధీమా వ్యక్తం చేశారు.

## ఈ కష్టం, ఈ శ్రమ మరొక్క 24 గంటలు కొనసాగించండి

### కూటమి కౌంటింగ్ ఏజెంట్లకు చంద్రబాబు దిశానిర్దేశం



టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో కూటమి పార్టీల ఏజెంట్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రేపు ఓట్ల లెక్కింపు వేళ మూడు పార్టీల ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రజలు ఐదేళ్ల పాటు పడ్డ కష్టాలకు రేపటితో అడ్డుకట్ట పడబోతోందని అన్నారు. "ఇప్పటివరకు ఎంతో కష్టపడ్డారు.... ఈ కష్టాన్ని, శ్రమను వచ్చే 24 గంటల పాటూ కొనసాగించాలి. ఎన్నో విపత్కర పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డాం. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై రాద్ధాంతం చేయాలనుకున్న వైసీపీకి సుప్రీం కోర్టులోనూ మొట్టికాయలు తప్పలేదు. ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ కౌంటింగ్ లో హింసకు పాల్పడేందుకు సిద్ధంగా ఉంది. కూటమి కౌంటింగ్ ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు... నిబంధనలు పాటించేలా పట్టుబట్టాలి. కౌంటింగ్ ఏజంట్లు ఎలా వ్యవహరించాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చాం. ఏజెంట్లు నిర్దేశిత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లాలి. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు... తర్వాత ఈవీఎం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అన్ని రౌండ్లు పూర్తయ్యే వరకు ఏజెంట్లు ఎవరూ బయటకు రావొద్దు. కంట్రోల్ యూనిట్ నెంబర్ ప్రకారం సీల్ ను ప్రతి ఏజెంట్ సరి చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ 17-సీ ఫాం దగ్గర ఉంచుకుని పోలైన ఓట్లను... కౌంటింగ్ లో వచ్చిన ఓట్లను సరి చేసుకోవాలి. అన్ని రౌండ్లు పూర్తయ్యాక పోలైన ఓట్లకు, కౌంటింగ్ లో వచ్చిన ఓట్లలో తేడాలు ఉంటే వీవీప్యాట్ లు లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ కు వెళ్లిన ఏజంట్లకు ఏమాత్రం అనుమానం ఉన్నా ఆర్వోకు అభ్యంతరం తెలపవచ్చు. ఆర్వోలకు ఇచ్చిన ఫిర్యాదులపై ఆక్నాలెడ్జ్ మెంట్ (రసీదు) తప్పకుండా తీసుకోవాలి. మనకున్న అభ్యంతరాలపై నిబంధనలు పాటిస్తూనే అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. డిక్లరేషన్ ఫామ్ తప్పకుండా తీసుకోవాలి. అనారోగ్య కారణాలతో ఏజంట్ ఎవరైనా రాలేకపోతే నిబంధనల ప్రకారం కౌంటింగ్ కు ముందే మరొకరిని నియమించుకునే వెసులుబాటు ఉంది. నిబంధనలు అమలయ్యేలా చూడటంలో ఎవరూ రాజీ పడొద్దు. ప్రతి ఓటూ కీలకమే అనేది ఏజెంట్లు గుర్తుంచుకుని లెక్కింపు ప్రక్రియలో పాల్గొనాలి" అని చంద్రబాబు నాయుడు సూచించారు.



## ధర్మారం గ్రామంలో బడిబాట కార్యక్రమం

జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో సోమవారం రోజున బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలను పాఠశాలలో చేర్పించాలని చేసుకుంటున్న యంపియుపిఎస్ ధర్మారం పాఠశాల ఉపాధ్యాయులు తుంగూరి గోపాల్ ఆధ్వర్యంలో గ్రామం లోని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారుకార్యక్రమంలో ఎ ఎ పి సి ఛైర్మెన్ శ్రీలత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన బయ్యారం ఎక్సెలెంట్ విద్యార్థులు

### - పాలిటెక్నిక్ టెక్నిక్ పరీక్ష లో ప్రతిభ చాటిన సుశాంత్, రాంచరణ్.

### - రాష్ట్ర స్థాయిలో ఎంట్రన్స్ పరీక్ష లో స్టేట్ ఐదవ ర్యాంక్ సాధించిన ఎక్సెలెంట్ విద్యార్థి సుశాంత్.



జనసముద్రం న్యూస్, పినపాక, జూన్ 3.విద్యార్థుల ఎంతో ఆసక్తి గా ఎదురు చూస్తున్న పాలిసెట్ 2024 జూన్ 3న ఫలితాలు జూన్ 3న మధ్యాహ్నం 12 గంటలకు అధికారులు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 82,809 మంది విద్యార్థులు హాజరయ్యారు.పినపాక మండలం లో గల ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థి ఉప్పాక గ్రామానికి చెందిన సుశాంత్, రాజుపేట గ్రామానికి చెందిన మరొక విద్యార్థి ఎన్ రాంచరణ్ రాష్ట్ర స్థాయిలో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష లో ప్రతిభ చాటి ఐదవ ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో మరొక విద్యార్థి 772 ర్యాంక్ సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో వరుసగాఎక్సెలెంట్ బాషా హై స్కూల్ ఎన్నో విజయాలు సొంతం చేసుకుంటున్నదని, విద్యార్థులకు కాన్సెప్ట్ ఆధారంగా పాఠాలు బోధిస్తారని డైరెక్టర్ బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్ సంయుక్త ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ వచ్చినందుకు చాలా సంతోషం గా ఉందని, ఇందుకు గాను సహకరించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండీ యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటు...ప్రగతికి చోటు



అమ్ముకునే వస్తువు కాదెప్పుడు ఓటునమ్మకంతో వమ్ము చేయకు నీకు చేటుప్రజాస్వామ్య రక్షణకు ఇది తొలిమెట్టుదేశాభివృద్ధికి ఆయువు పట్టుప్రజల కొరకు పాల నయె జగతి అవినీతి లేని సమాజమే కదా ప్రగతి నాయకు న్నిగెలిపించాలని వేసే ప్రతిఅడు గుచె డుచేసే మోసాన్ని ఓటుతోని కడుగునీ వేలితో కొత్త సిద్ధాంతాన్ని రాసి చూడుయోచనతో ఓటు వేసి గెలవాలి నేడు ఒక్కరోజు మురిపానికి మార్చుకోకు నీ తీరుప్రలోబాలపర్వంలో దిగజార్చకు జోరు ఐదేండ్లకు సుపరిపాలన కోరుకోమన్నాఐదువందల నోటుకు లొంగిపోకు అన్నా ఉచితాలు కావు అవి నీవుకట్టె పన్నుకు ప్రతి రూపాలునాయకుల ఇండ్లనుంచి ఇవ్వా ంవరు తాయిలాలుఓటొక్కటేఆయుధముసమరంలో గెలుచుటకై నీవే ఇక సాయుధమువద్దనుకో ముళ్లు పరిచె నాయకున్నిఎన్నుకో మేలుచేసే ధీరున్నిదన్నుకో భావి భద్రత పౌరున్ని

డా.సముద్రాల శ్రీదేవి 9949837743



## రాచకాలువ పనులను వెంటనే పూర్తి చేయాలి:సిపిఎం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం వడపర్తి కత్వ నుండి భువనగిరి పెద్ద చెరువులోకి నీళ్లు పోయే రాచకాల్వ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ డిమాండ్ చేశారు.నాయకులతో కలిసి రాచకాల్వను పరిశీలించి మాట్లాడారు.కాల్వలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించి,కాల్వపనులకు నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు.రైతులు పొలాలకు వెళ్లడానికి కాల్వపై 14 చోట్ల బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలన్నారు.



## గాలివాన బీభత్సం కోళ్ల ఫారం ధ్వంసం

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.03)జనసముద్రం న్యూస్ రామన్నపేట మండలం బాచుపల్లిలో గాలివాన బీభత్సానికి కోళ్ల ఫారం ధ్వంసం అయింది.జినుకల శ్రీశైలానికి చెందిన కోళ్ల ఫారం ఈదురు గాలులతో ఒక్కసారిగా కుప్పకూలింది.దీంతో ఫారంలోని వందలాది కోళ్లు మృతి చెందాయి.సుమారు ఐదు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని శ్రీశైలం వాపోతున్నారు.ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని కోరుతున్నారు.

## జోరుగా కల్తీకల్లు విక్రయం? చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం, పట్టించుకోని ఆఫ్కారీ శాఖ?





జన సముద్రం న్యూస్, జూన్3,(పాపన్నపేట ) కల్తీ కల్లు కలవర పెడుతున్నాయి. కల్లు తక్కువ మందు ఎక్కువ వేసి ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారు. నిబంధనలను సైతం తుంగలో తొక్కి హైవే పక్కన కల్లు దుకాణం పెట్టి విక్రయిస్తున్నారు. మత్తుకు బానిసైన రైతులు, యువకులు ఉదయం నుంచి రాత్రి వరకు అక్కడే ఉంటూ ఇల్లును గుల్ల చేసుకుంటున్నారని, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మహిళలు వాపోతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎక్సైజ్ అధికారులు పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పాపన్నపేట మండల పరిధిలోని గ్రామాల్లో ఎల్లపూర్ ఎనకెపల్లి, గాజుల గూడెం, ఎల్లమ్మ గడ్డ కల్లు దుకాణం ఏర్పాటు చేయాల్సిన నిర్వాహకులు దర్జాగా రోడ్డు పక్కనే కల్తీ కళ్ళు ను విక్రయం చేస్తున్నారు కల్లు తయారీలో చెట్టు కల్లు తక్కువ...దానిలో మత్తు మందును అధికంగా కలుపుతున్నారు. మత్తు మందు కల్లుకు బానిసవుతున్నారు. కల్లు ప్రియులు తమ కుటుంబాలను పట్టించుకొకుండా కల్లు దుకాణం వద్దే రాత్రి పగలు అనే తేడా లేకుండా అక్కడే గడుపుతున్నారు. విలువైన సమయాన్ని ఇలా కల్లు దుకాణంలో గడపడంతో, కుటుంబ పోషణ భారమై అప్పులపాలై, రోడ్డున పడుతున్నారు. అంతేకాకుండా మత్తు కల్లును సేవించడంతో ఆరోగ్యాలను పాడుచేసుకుంటూ ఆసుపత్రుల పాలవుతున్నారు.అనుమతి ఒక చోట...కొనసాగతున్నది మరో చోట:కల్లు దుకాణలు ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. కానీ ప్రభుత్వ అనుమతులకు విరుద్దంగా నిర్వహకులు? జాతీయ రహదారి పక్కనే కల్లు దుకాణాన్ని ఏర్పాటు చేసి జోరుగా విక్రయాలు జరుపుతున్నారు. నిర్వహకులు ధనర్జానే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. రహదారి పక్కనే ఏర్పాటు చేయడంతో మత్తు కల్లు తాగి వాహనాలు నడపడం, దారి వెంట నడుచుకుంటూ వేళ్లుతుండటంతో గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం. ఆ దారి మీదుగా మహిళలు వేళ్లాలంటే కూడ జంకుతున్నారు.పట్టించుకొని ఎక్సైజ్ అధికారులు. ..జాతీయ రహదారికి సుమారుగా 1 కిలో మీటర్ల దూరంలో ఉండాల్సిన కల్లు దుకాణం హైవేకు సమీపంలో కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకొవడం లేదు. అనుమతి ఒక చోట తీసుకుని, మరో చోట కల్లుదుకాణాన్ని కొనసాగిస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కల్లుదుకాణం నిర్వహకులపై ఎక్సైజ్ అధికారులు ఏలాంటి చర్యలు తీసుకొకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైన సంబంధిత జిల్లా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కల్లుదుకాణ నిర్వహకులపై చర్యలు తీసుకొవడంతో పాటు కల్లుదుకాణాన్ని గ్రామంలోకి మార్చాలని పలువురు కొరుతున్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఎబివిపి నాయకుడు యలమల గోపీచంద్




జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:3దేవరకొండ నియోజకవర్గంలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ, అధిక ఫీజులు వసూలు మరియు యూనిఫాం, షూ, బుక్స్, స్టేషనరీ అంటు వేలకు వేలు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఎబివిపి నాయకుడు యలమల గోపీచంద్ అన్నారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను అమ్ముతూ, విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తూ వివిధ రకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.తెలంగాణ విద్యాశాఖ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో యూనిఫాం, షూ, బుక్స్, స్టేషనరీ అమ్మకూడదని డీఈవో ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో ఇవి విక్రయించకూడదని ఆదేశాలు ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల పర్యవేక్షణకు మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ యూనిఫాం, స్టేషనరీ అమ్మకుండా చూసుకోవాలని డీఈవో తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నెంబర్ 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్న వాటిని ఏ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు, స్పెషల్ ఫీజులు, బస్సుఫీజు, యూనిఫామ్ ఫీజు, బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్ 91 ప్రకారం కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు టెక్నో ఈ టెక్నో డిజె, టారెంట్, ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల నడప వద్దని పాఠ్యపుస్తకాలను అమ్మవద్దని ఉన్న వాటిని కూడా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాల పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర వీడి, స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న మరియు తెలంగాణ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫాం, షూ, బుక్స్, స్టేషనరీ అమ్ముతున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దుచేసి వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 3 చాలా సంవత్సరాల కాలం తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో అందరిలో ఆనందోత్సవం చిన్నపిల్లలుగా మారిన పూర్వ విద్యార్థులుమహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివారం శ్రీ వివేకానంద పాఠశాలలో 1989-98 మధ్య విద్యా బుద్ధులు నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ బ్యాచ్ కి చెందిన విద్యార్థిని, విద్యార్థులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు. అపూర్వ కలయికతో ఒకరోజు బాధలు తెలియని నువ్వులు,మౌనం తెలియని మాటలు, కోపం ఎరగని ప్రేమ, కష్టం ఎరుగని క్షణాలు కలుద్దాం మనందరం మరోసారి అంటూ విద్యార్థిని విద్యార్థులు గుర్తుంచుకున్నారు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన ఆచార్యులు ఆకరపు విశ్వనాథం , పెద్ద శ్రీనివాస్, మంగిలాల్, ప్రభాకర్, రాణి,ఎద్దయ్య, వాణి, ధనలక్ష్మి, హాజరై మాట్లాడుతూ కాలం ఎంతో విలువైనదని తిరిగి పైన కాలం రావడం కష్టమని మీరందరూ చిన్ననాడు ఈ పాఠశాలలో గడిపిన క్షణాలు నాకు ఇంకా గుర్తుకొస్తున్నాయని ఆనాటి అల్లర్లు ఆనాటి ఆటలు నా మదిలో మెదులుతున్నట్లు మీరంతా భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందాలని ఆశీర్వదిస్తున్నట్లు ఉపాధ్యాయులు అన్నారు కార్యక్రమానికి ముందు ఉపాధ్యాయులందరినీ పూర్వ విద్యార్థులు వేదిక మీదికి ఆత్మీయంగా స్వాగతించి మధురమైన మరిచిపోలేని వారికి సన్మానం చేయడం జరిగింది ఈ తీయని వేడుకల్లో పూర్వ విద్యార్థులు చిదర కిషోర్ ,యాదా సంతోష్ ,మహిపాల్ ,భిక్షపతి ,రాజారామ్ ,సుమన్ ,ఏకనాథ్ ,గీత, సంధ్య, స్వప్న, రాధిక, పాల్గొనగా భోజన సమయంలో చిన్ననాటి జ్ఞాపకాలు మాట్లాడుకుంటూ ఆత్మీయంగా పలకరించుకుంటూ అలనాడు అందరూ కలిసి ఒకే చోట భోజన సమయంలో చేసిన భోజనాన్ని గుర్తుచేసుకొని సంతోషపడ్డారు అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో కాలుష్యం బాగా పెరిగిపోయి గాలిలో ఉష్ణ శాతం పెరుగుతున్నందున వేసవి కాలంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అవుతున్న తరుణంలో భవిష్యత్ తరాలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు హాజరైన స్నేహితులందరికి తోటి స్నేహితుడు కిషోర్ మొక్కలను అందచేశారు కార్యక్రమానంతరం అందరూ కలిసి చిందులు వేయడం జరిగింది



## విజేత ఎవరో రేపు నాలుగు గంటల వరకు తెలుస్తోంది

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి ఎంపీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులలో విజేత ఎవరో రేపు సాయంత్రం నాలుగు గంటల వరకు తెలుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు తెలిపారు. మొత్తం నోటాతో కలిపి 40 మంది అభ్యర్థులు పోటీ చేశారు.భువనగిరి లోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో రేపు ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు.ఉదయం 6 గంటలకే అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సివిల్స్ ర్యాంకర్ సాయి కిరణ్

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో హైదరాబాదులో సీఎంను కలిసిన సాయి కిరణ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన నందాల సాయి కిరణ్ యూపీఎస్సీ విడుదల చేసిన సివిల్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 27వ ర్యాంకు సాధించారు. కాగా సోమవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సాయికిరణ్ సీఎం రేవంత్ రెడ్డి శాలువాతో అభినందించారు. భవిష్యత్తులో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు

# జనం కోసం జనరల్ బోగీలు- కోటి ఉత్తరాల విన్నపం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 3 ప్రతి రైలులో సాధారణ భోగీలను ఐదుకు పెంచాలనీ ప్రధానమంత్రి దివ్య సన్నిధికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల గాంధేయ మార్గంలో విజ్ఞప్తి రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమ%శీ% లో భాగంగా కారేపల్లి మండలంలో కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య స్వయంగా ఉత్తరం రాసి మద్దతు ప్రతి రైలులో సాధారణ భోగీ ల సంఖ్యను ఐదుకు పెంచాలని ఐదు సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్, జాతీయఅవార్డు గ్రహీత-డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా కారేపల్లి మండలం టేకులగూడెంలో యువజన నాయకుడు పెద్ద బోయిన ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమ0 జరిగింది. సీనియర్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య స్వయంగా ఉత్తరం రాసి ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల గాంధీ మార్గంలో ఉద్యమాన్ని వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా సుమారు 60 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా, ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఆగమ్య గోచరంగా ఉంటుందని,సీట్లు తక్కువగా ఉండటం,బోగీల్లో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఉన్నటువంటి భారతీయ రైల్వేలు సాధారణ పౌరునికి అందిస్తున్న సేవలు మాత్రం శూన్యంగా ఉన్నాయని, ప్రతి పేదవాడు విద్య, వైద్యం, ఆరోగ్యం, బంధువుల సందర్శన, అత్యవసర పనుల రీత్యా ఆశ్రయించేది సరసమైన ధరలో లభించేటువంటి రైలు నేనని, కానీ సౌకర్యాల పరంగా రైల్వేలుఅందిస్తున్న సేవలు అగమ్య గోచరంగా ఉన్నాయని డాక్టర్ అశోక్ తెలిపారు. నెల రోజుల క్రితం తెలంగాణలోని మహబూబాబాద్ లో కోణార్క్ ఎక్స్ప్రెస్ ఎక్కుతూ ఒక దళిత స్త్రీ కిందపడి చంకలో ఉన్న పాపతో పాటు కడుపులో ఉన్న పిండాన్ని కూడా కోల్పోవడంతో కలత చెంది ఈ బృహత్తర




కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇప్పటివరకు తెలంగాణలోని 30 జిల్లాల్లో చైతన్య సదస్సులు నిర్వహిస్తూ ,ఇటీవలనే గుజరాత్ రాష్ట్రానికి వెళ్లి, అక్కడ కూడా పలు జిల్లాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి న అనంతరం, ఆంధ్రప్రదేశ్ లోని 14 జిల్లాల్లో చైతన్య సదస్సులు నిర్వహిస్తూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నట్లు డాక్టర్ అశోక్ తెలిపారు.ఈ అంశాన్ని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా - టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్ ,న్యూఢిల్లీ-110011 చిరునామాకు మన బాధను, డిమాండ్ ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని, అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వారి మిత్రులు, బంధువుల ద్వారా ఒక్కొక్కరు 100 మందితో రాయించాలని పోస్ట్ చేయాలని, మరియు ఈ విషయాన్ని వందమందికి వాట్సప్ గ్రూపులలో షేర్ చేయాలని, అంతేకాకుండాకు ట్విట్టర్ ఖాతాలో ఎక్స్ ద్వారా ట్వీట్ చేయాలనికోరారు. వివరాలకు 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. కారేపల్లి మండలంలో జరిగిన ఉత్తరాల కార్యక్రమానికి జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి, దప్పు శ్రీను,వివిధ ఉద్యోగ అవసరార్థం రోజువారి రైలు ప్రయాణికులు మద్దతు తెలిపి ప్రధానమంత్రికి స్వయంగా ఉత్తరాలు రాశారు.

# అటవీ శాఖ అధికారుల పై దాడి



ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 3 జన్నారం మండలంలోని తపలాపూర్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ బీట్ అధికారి అల్లం సాయికుమార్ పై ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో దాడి చేశారు. బాధితులు పోలీసుల కథనం ప్రకారం జన్నారం మండలం, తపలాపూర్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద అతను విధులలో భాగంగా వాహనాలు ఆపి తనిఖీ చేయుచుండగా ఒక వైట్ కలర్ కార్ ఆక్సిడెంట్ చేసి వస్తుందని, నమ్మదగిన సాయి కుమార్ కు వచ్చిన సమాచారం మేరకు రాత్రి 11 గంటల సమయంలో ఒక షిఫ్ట్ డిజైర్ కారును ఆపి చెక్ చేస్తుండగా దండేపల్లి మండలం తాళ్లపేట వైపు నుండి బైక్ లపై కొందరు వ్యక్తులు వచ్చి షిఫ్ట్ కారులో ఉన్న వారితో వాదన పడుతుండగా, వారికి వాదన పడవద్దని సర్ది చెప్పే ప్రయత్నం చేయి క్రమంలో ఏ సాయికుమార్ ను దండేపల్లి మండలం మెదరిపేట గ్రామానికి చెందిన ఆదే శ్రవణ్, తీగల ఉదయ్, బైక్ పై వచ్చిననువ్వేంటి చెక్ చేసేది అంటూ సాయికుమార్ విధులు అటకం కలిగించి విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారు. తపల్ పూర్ ఫారెస్ట్ తనిఖీ కేద్రం వద్ద ఉన్న వాచర్ ఉత్కూరు శ్రీనివాస్ వాదనను ఆపడానికి ప్రయత్నం చేయగా అతనిపై కూడా పిడుగుద్దుల తో దాడి చేశారు దీనిపై జన్నారం ఎస్ ఐ రాజ్యవర్ధన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు



# పిడుగుపాటుకు రెండు జెర్సీ ఆవులు మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.03) జనసముద్రం న్యూస్ తుర్కపల్లి మండలం గోగులగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలో పిడుగుపాటుకు రెండు జెర్సీ ఆవులు మృతి చెందిన సంఘటన జరిగింది.ధరావత్ చందు అనే రైతుకు చెందిన రెండు జెర్సీ ఆవులు పిడుగుపాటుకు మృతి చెందాయి.ఈ రెండు ఆవుల విలువ సుమారు రెండు లక్షల ఉంటుందని బాధితుడు తెలిపారు.

# మత్స్యకారులు మత్స్యకార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి


**తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం సమావేశం**

**చొప్పదండి నియోజకవర్గంలో రిటైల్ చేపల మార్కెట్ నిర్మించాలని డిమాండ్**

**ప్రభుత్వం బడ్జెట్ లో 200 కోట్ల కేటాయించాలి**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం సమావేశం సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ7.. 2024 సం.ములో ఉచిత చేపల రొయ్య పిల్లలకు బడ్జెట్ 200 కోట్ల రూ,,కెటాయించి సొసైటీల ఖాతాలో నగదు జమచేయాలి. మృగశిర కార్తెను రాష్ట్ర ప్రభుత్వం చేపల పండుగగా నిర్వహించాలి అని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 8వ తేదీని మృగశిర కార్తెను చేపల పండుగగా ప్రకటించి నిర్వహించాలని, ఈ సంవత్సరం చేప రోయ్యపిల్లల పంపిణీ టెండర్ల విధానం కాకుండా మత్స్య సోసైటీ ఖాతలో నగదు జమచేయాలని, గత పది సంవత్సరాల నుండి చేపల, రొయ్యల పంపీణీ టెండర్లలో జరిగిన అవినీతి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో మత్స్యపరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య శాఖ మంత్రిని నియమించాలని లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో పిట్టల వెంకటేష్ అధ్యక్షతన చొప్పదండి టౌన్ ముదిరాజ్ మత్స్యకారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి, రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4 లక్షల 20 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారు, తెలంగాణ రాష్ట్రం సాధించుకుని 10సంవత్సరాలు కావస్తున్న మత్స్యకారుల జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదు. తెలంగాణలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమం పట్ల కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 6 నెలలు గడిచిన మత్స్యశాఖకు మంత్రిని నియమించలేదని,జూన్ నెల వస్తున్న ఇప్పటి వరకు మత్స్యకారులకు ఇచ్చే చేప పిల్లల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 200 కోట్లు రూ,, కేటాయించి ప్రతీ సొసైటీ బ్యాంక్ అకౌంట్లో నగదు చేయాలని, అదే విదంగా రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం మృగశిర కార్తెను చేపల పండుగ నిర్వహించిందని జూన్ 8 తారికు దగ్గరపడుతున్న ఇప్పటికీ ఈ ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం సరైంది కాదని విమర్శించారు. తెలంగాణాలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నదీ పరివాహక ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారు, మరోవైపు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాలలో రసాయనక డ్రైనేజీ మొత్తం చెరువులు కుంటల్లో కలవడం వల్ల మత్స్య సంపద అంతరించిపోతుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు కుంటలు నదీ పరివాహక ప్రాంతాల భూములను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి పూడికలు తీయించి ఫెన్సింగ్ వేసి జలవనరులను, మత్స్య వృత్తిని కాపాడాలని టీఎంకేఎంఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది వందలాదిమంది మత్స్యకారులు వృత్తి ప్రమాదంలో చనిపోయి మత్స్యశాఖ నుండి ఎక్స్రేషియో ఇన్సూరెన్స్ అందక ఆ కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సహాయంకోసం ఎదురుచూస్తున్నాయి అని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుటుంబాలను అదుకోవాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్ణ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి కల్పించి వలసల నివారణ చేపట్టాలని ఇందుకోసం కబ్జాలకు గురవుతున్న చెరువులు కుంటలను ఉపాధి హామీ పనుల ద్వారా ఫెన్సింగ్ పూడికలు చెరువుల చుట్టూ చింత కుంకుడు సీతా ఫలాలు మామిడి అల్లనేరెడ్డి ఉసిరి చెట్లను నాటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూనె శేఖర్ అధ్యక్షులు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం చొప్పదండి మండల పిట్టల వెంకటేష్ సొసైటీ అధ్యక్షులు చొప్పదండి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మంద రవి కొక్కు కనక స్వామి ఆంజనేయులు ఘనవేని లచ్చయ్య బాణవీని కుమార్ పిట్టల సాగర్ కీర్తి రాజు చిల్ల శ్రీనివాస్ కుందేళ్ళ వెంకటేష్ గుండ్ల గౌతం చీకట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.





# లెక్క" ల పంచాయతీ తేల్చాలి

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 3 జూన్ తెలంగాణ రాష్ట్రంలో జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో "లెక్క""ల మాస్టారుల పంచాయతీ తేల్చాలని గగ్గోలు పెడుతున్నారు.పాఠశాలలు ప్రారంభానికి ముందే "ఫిజిక్స్" బోధించే ఉపాధ్యాయులుఇకనుండి 6వ తరగతి, 7వతరగతి విద్యార్థులకు "గణితం" సబ్జెక్టు కూడా బోధించాలని ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.ఇది అన్యాయం అంటూ.. "ఫిజిక్స్" బోధించే ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని ఆశ్రయించి తమ ఆవేదనను వెల్లబోస ుకుంటున్నారు.గణితం బోధించే ఉపాధ్యాయులకు తక్కువ పని గంటలు ఉంటాయని, తామే ఎక్కువ గంటలు పనిచేస్తామని, అయినా అదనంగా గణితం బోధించమనడం ఏమిటి అని ప్రశ్నించారు.అసలు ఈ విషయం పాతదని గణితం బోధించే ఉపాధ్యాయులు అంటున్నారు .పరస్పర వాదనల నేపథ్యంలో ఈ ఏడాది బోధనకు ఏ స్థాయిలో సమస్య తలెత్తుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చెందుతున్నారు.గణితం కన్నా భౌతిక, రసాయన శాస్త్రాల బోధన కష్టతరమని అంటున్నారు.డిగ్రీలో, బీఈడీ లో గణితం చదవాలన్నా అర్హత నిబంధనలు లేవు. ఇలా గణితం నేపథ్యం లేని ఫిజిక్స్ టీచర్లు అధ్యాపకులు ఉన్నారు.వారిని గణితం బోధించమంటే ఎలా వీలవుతుంది?. దీనిపై తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేయాలి.ప్రభుత్వ ఉపాధ్యాయులు బీఈడీ చేసిన సమయంలో ఇప్పుడున్న సిలబస్ లేకపోవడం గమనార్హం. స్కూలు తెరిచేలోగా సమస్య పరిష్కరించలేకపోతే విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని నిపుణులు, మేధావి వర్గాలు చెబుతున్నారు.

# తెలంగాణకు రక్షణ కవచం

# బిఆర్ఎస్ పార్టీ : మాజీ మంత్రి వనమా

**ప్రజల గుండెల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఎవరు దూరం చేయలేరు : మాజీ మంత్రి వనమా**

**తెలంగాణ రాష్ట్రాన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం : జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు**



కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్:కెసిఆర్ పిలుపుమేరకు దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి, తెలంగాణ తల్లికి పూలమాలవేసి, ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంచిన : జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు , మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ దిండిగల్ రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బాదవత్ శాంతి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తన వంతు సహాయంగా

జనసముద్రం వార్తలు జూన్ 3 మేడ్చల్ మల్కాజిగిరి న్యూస్ (ప్రతినిధి) ఈరోజు కీసర మండల ఆఫీస్ దగ్గర స్నేహ కాలనీలో తమిళ్ సరోజమ్మ గారు స్వర్గస్తులైనారు, వారికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబం సభ్యులను పరామర్శించి తన వంతు సాయంగా 5000 రూపాయలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపిటిసి (మాజీ ఉపసర్పంచ్) రమేష్ గుప్తా గారు

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 03ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లె వద్ద బైకు అదుపుతప్పి యువకుడు మృతి చెందాడుమృతుడు రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేటకు చెందిన అన్నమయ్య (32) గా పోలీసులు గుర్తించారు**




**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు**

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# శాస్త్రక్తంగా యాదాద్రి స్వామివారి నిత్య కళ్యాణం



యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.03) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట కొండపై ప్రధానాలయంలో సోమవారం శ్రీ లక్ష్మీ నృసింహుల నిత్య కళ్యాణం శాస్రోక్తంగా నిర్వహించారు.ఉత్సవ మూర్తులను దివ్యమనోహరంగా అలంకరిం చారు. యాగశాలలో సుదర్శన నరసింహ యాగం జరిపిన అర్చకులు గజవాహనంపై అంతర్ ప్రాకార మండపంలోని కళ్యాణ మండపంపై అధిష్టింపజేసి మంగళ వాయిద్యాలు,వేదమంత్రాలతో పాంచరాత్ర అగమశాస్త్ర పద్ధతిలో నిత్య కళ్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



# ఘనంగా మాజీ ఎంపీటీసీ

# పాలకూర జంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పాలకూర జంగయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించిన నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ %డ%పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,నాయకులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,తంతరపల్లి భాస్కర్ గౌడ్,ఎరుకల కృష్ణ గౌడ్,ఆమిదాల శ్రీధర్ గౌడ్,గొట్టిముక్కల సురేందర్ రెడ్డి,కోరిమీల్ల గణేష్ రెడ్డి,ఎరుకల నాగరాజు గౌడ్,ఆమిదాల శేఖర్ గౌడ్,పొగాకు కృష్ణ,,మల్లేష్,ఎరుకల సుమన్ గౌడ్,ఆమిదాల సోషిల్ గౌడ్,నెమరగోముల పాండు,రాము,బోదాసు గండయ్య,గడ్డం ఈశ్వర్ పాల్గొన్నారు



## కౌంటింగ్ కేంద్రాల వద్ద వాహనాలు దారింపు చర్యలు తీసుకున్నఎస్పీ మేరీ ప్రశాంతి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 3ఏలూరు జిల్లా ఏలూరు సి . అర్ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ లో జూన్ 4 వ తేదీ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలూరు పట్టణం లో పలు ఏర్పాట్లను గురించి ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి .మేరీ ప్రశాంతి ఐపిఎస్ ఈ క్రింది విధంగా తెలిపారు??జూన్ 4 వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా, కౌంటింగ్ కేంద్రం వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించుటకు గాను ఏలూరులో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. ఈ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ఈ రోజు నుండి అనగా 03-06-2024 తేదీ రాత్రి 10.00 గంటల నుంచి జరుగునని ఏలూరు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈ రోజు అనగా 03.06.2024 రాత్రి 10.00 గంటల నుంచి ది 04-06-2024 తేదీ కౌంటింగ్ పూర్తి పూర్తి అయ్యే అంత వరకు ఏలూరు మినీ బైపాస్ రోడ్డు లో భారీ మరియు మద్యతరహ రవాణా వాహనముల రాకపోకలు పై నిషేధం విధించినారు అత్యవసర వాహనాలు మరియు సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ కి కౌంటింగ్ నిమిత్తం వెళ్ళు వాహనాలను ఏ మార్గం ద్వారా అయినా అనుమతించబడును.అదేవిధంగా కౌంటింగ్ సెంటర్ వద్ద, పరిసర ప్రాంతాలలో అణువణువు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నదని చ



## జిల్లాలో మలేరియా రహిత జిల్లాగా సాధిద్దాం. డి అండ్ ఎమ్ హెచ్ ఓ. వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 3మలేరియా రహిత సమాజము కోసము ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని తద్వారా ఏలూరు జిల్లా మలేరియా రహిత జిల్లాగా సాధించడం పెద్ద కష్టమేమీ కాదని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శర్మిష్ట సూచించారు ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్య లయంలో జిల్లాస్థాయి ల్యాబ్ టెక్నీషియన్ల సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ రోగ నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్స్ పాత్ర చాలా కీలకమని వచ్చే రోగులను ప్రేమతో పలకరించి,ఆదరించి ల్యాబ్ పరీక్షలు పెంచాలని తద్వారా రోగి ఏ వ్యాధితో బాధపడతారో తెలుస్తుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 63 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని ఈ వర్షాకాలంలో జ్వరాలు తీవ్రత పెరిగే అవకాశం ఉంది కాబట్టి ప్రతి జ్వరముతో బాధపడుతున్న వ్యక్తికి రక్త పరీక్షలు చేయాలని, డెంగు మలేరియా కిట్లు సరిపడా ఉన్నాయని సూచించారు తక్కువ రక్తపరీక్షలు చేసిన సిబ్బందిని మందలించారు అలాగే ఈ జూన్ నెల అంతా "మలేరియా వ్యతిరేక మాసోత్సవ " కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మలేరియా జ్వరాల పట్ల అవగాహన కల్పించాలని తద్వారా 2027 నాటికి మలేరియా రహిత జిల్లాగా సాధించుకోవచ్చుని, ప్రతి ఒక్క వైద్య ఉద్యోగి కష్టపడి పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రోగ్రాం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మిఅసిస్టెంట్ మలేరియా అధికారులు జే గోవిందరావు,పందిరి శ్రీనివాసరావుహెల్త్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాసరావు కరుణ, వరలక్ష్మి,ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు





## పేద విద్యార్థులకు గొప్ప విద్యా అవకాశం

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 03ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం పేద విద్యార్థులకు గొప్ప విద్య అవకాశం కల్పిస్తుంది ప్రాంతం వర్గం వర్ణం కులం మతం తేడా లేకుండా అన్ని వర్గాల వారికి అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి ఉచిత విద్య అవకాశం ఉచిత వసతి అవకాశం కల్పిస్తూ పేద విద్యార్థులను మట్టిలో మాణిక్యాలు తయారు చేయాలన్న సంకల్పంతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అవకాశం ప్రభుత్వం ద్వారా కల్పిస్తూ ఉచితంగా వసతి అన్ని రకాల భోజన వసతి సౌకర్యం వస్త్ర సౌకర్యం కాస్మెటిక్ సౌకర్యం కల్పిస్తూ పేద విద్యార్థులను ఆదుకుంటున్న జీవనజ్యోతి ఆనంద నిలయం పేద విద్యార్థులకు విద్యను అందిస్తూ ఉచిత అన్ని రకాల వసతి సౌకర్యాలు ఏర్పరుస్తూ ఎంతోమంది పేద విద్యార్థులకు ఎన్నో రకాల విద్యాసామాగ్రిని అందిస్తూ గత 12 సంవత్సరాలుగా సేవా మార్గంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలను చేస్తూ ఎన్నో రకాల అవార్డులను కైవసం చేసుకున్న జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రతి ఒక్కరూ సేవాభావంతో మీకు కనిపించిన ప్రతి పేద విద్యార్థిని ఉచిత విద్య కొరకు ఉచిత వసతి కొరకు జీవనజ్యోతి ఆనంద నిలయం సంప్రదించమని తెలియజేయగలరు మానవత్వం మన అందరిదీ ఒక్కో పేద విద్యార్థిని పాఠశాలలో చేర్పించుటకు కృషి చూపిన ప్రతి ఒక్కరికి తగిన పారితోషికం ఇవ్వబడును ప్రత్యేక సన్మాన కార్యక్రమం ప్రత్యేక సేవ ప్రశంసా పత్రం రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం తో పాటు సన్మానం ఏర్పాటు చేయబడును గమనించి ప్రతి ఒక్కరు వారి వంతు సేవాభావముతో పేద విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు అందించి విద్యను పొందే అవకాశాన్ని దారి చూపించగలరు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు, వైస్ చైర్మన్ పాణ్యం జీవనజ్యోతి, సీసీ కెమెరా నిఘానేత్రం పరిశీలకులు అభిరామ్, వర్కింగ్ మేనేజర్ ,రఘురాం చరవాణి పబ్లిసిటీ మేనేజర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారుసంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు9703105755 901418427 990105566597 893603901 8096480915

# గ్రంధాలయానికి ఎదురుగా ఉన్న వైన్ షాపును తొలగించాలి

### పాచిపెంట విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్ ఉద్యోగులు నిరసన.





జనసముద్రం న్యూస్. పాచిపెంట మండలం. తేదీ : 3 జూన్ 2024. పాచిపెంట మండల కేంద్రం గ్రంథాలయాలనికి ఎదురుగా ఉన్న వైన్ షాప్ వలన ప్రతిరోజు గ్రంథాలయం కి చదువుకోడానికి వచ్చిన విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగులు,మరియు రిటైర్డ్ ఉద్యోగులు మందుబాబుల యొక్క ఇబ్బందులు వారు చేస్తున్న ప్రవర్తనలు తట్టుకోలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గ్రంథాలయంనకు ఎదురుగా ఉన్న వైన్ షాపును దూర ప్రాంతానికి తరలించి అందరికీ మంచి విజ్ఞానాన్ని ఇచ్చే గ్రంథాలయం పై యువకులు వచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని యువజన సంఘం నాయకులు కొండంగి చిరంజీవి రాజు, సి.ఐ.టి.యు నాయకులు కోరాడ ఈశ్వరరావు, విద్యార్థి సంఘం నాయకులు కిషోర్, విజయ్ తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ సంవత్సరకాలంగా నిరంతరం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో ఆందోళన చేసిన రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం పట్టించుకోకపోవడం వలన మందు తాగిన సీసాలను, మైకా కవర్లను గ్రంథాలయం చుట్టూ ఆవరణలో నచ్చినట్టుగా పడేసి, అడుగుతున్న వాళ్లపై గొడవలు పడే పరిస్థితి కూడా ఉందని దీనిని అర్థం చేసుకొని గ్రంథాలయంనకు వచ్చినటువంటి వాళ్లకి విజ్ఞానం మరింత మెరుగుపడాలన్న ప్రశాంతమై వాతావరణాన్ని కల్పించి చదువుకోవాలన్న విద్యార్థులు, నిరుద్యోగులు,ఉపాధ్యాయులు,మరియు రిటైర్డ్ ఉద్యోగులు అందరికీ అనుకూలంగా గ్రంథాలయంనకు రావడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చాలా ప్రశాంతంగా ఉండే విధంగా జిల్లా కలెక్టర్ మరియు గ్రంథాలయం శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని విన్నవించారు ఈ గ్రంథాలయంనకు ఎదురుగా అతి దగ్గరలో ఉన్న వైన్ షాపును తక్షణమే తొలగించి ప్రజలను ఆదుకోవాలని రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి ముఖ్యంగా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య త్వరగా పట్టించుకోకపోతే ప్రత్యక్షంగా ఆందోళనకు ప్రజల్ని కూడగట్టి పోరాడతామని కూడా తెలిపారు. ఈ సమస్య పరిష్కారం చేయకపోతే గ్రంథాలయానికి వచ్చిన యువత కూడా మద్యానికి బానిస అయిపోయే ప్రమాదం కూడా ఉందని దీన్ని అర్థం చేసుకునే విధంగా ప్రభుత్వం అధికారులు ఆలోచించాలని భవిష్యత్తులో చేస్తున్న పోరాటాలలో ప్రజలంతా కూడా భాగస్వాములు కావాలని కోరారు.

# ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు చేయాలి


### శిక్షణలో తెలుసుకున్న విషయాల పట్ల మరింత అవగాహన పెంచుకోవాలి: జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూన్.3 ఏలూరు, జూన్, 3 : కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి శిక్షణలో అందించిన సూచనలు, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు చేయాలనీ జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల కౌంటింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ సిబ్బందికి కౌంటింగ్ పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి అవగాహన కలిగించడం జరిగిందని, సిబ్బంది శిక్షణలో తెలుసుకున్న విషయాల పట్ల మరింత అవగాహన పెంచుకుని కౌంటింగ్ విధులకు హాజరు కావాలన్నారు. సిబ్బంది తమకు ఏమైనా సందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని, ఓట్ల లెక్కింపులో సిబ్బంది ఎటువంటి కంగారు, గందరగోళం లేకుండా ప్రశాంతమైన మనస్సుతో కౌంటింగ్ విధులకు హాజరు కావాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది విధులకు సంబందించిన కౌంటింగ్ టేబుల్ కేటాయింపుపై ర్యాండమైజేషన్ మంగళవారం ఉదయం 5 గంటలకు జరుగుతుందన్నారు. కౌంటింగ్ సెంటర్ వద్ద సిబ్బందికి ఉదయం అల్పాహారం ఏర్పాటుచేయడం జరిగిందని, అల్పాహారం అనంతం సిబ్బంది ర్యాండమైజేషన్ తమకు కేటాయించిన నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ సెంటర్ కు వెళ్లి రిటర్నింగ్ అధికారికి రిపోర్ట్ చేయాలన్నారు. జూన్, 4వ తేదీన ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతుందన్నారు. ఓట్ల లెక్కింపునకు కౌంటింగ్ హాలులో 14 టేబుల్స్ అసెంబ్లీ, 14 టేబుల్స్ పార్లమెంట్ కు మొత్తం 28 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓట్ల సంఖ్యను బట్టి 16 నుండి 21 రౌండ్ల వరకు కౌంటింగ్ ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని, వాటిని సిబ్బందికి శిక్షణలో తెలియజేయడమే కాక, శిక్షణా ప్రదేశంలో ప్రాక్టికల్ శిక్షణ నిమిత్తం డెమో కూడా నిర్వహిస్తున్నామన్నారు. సరైన కారణం లేకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటును తిరస్కరించకూడన్నారు. ఓట్ల లెక్కింపు, ఇతర విశాలలో ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం , నూజివీడు, కైకలూరు, ఏలూరు, తదితర నియోజకవర్గాల కౌంటింగ్ సిబ్బందికి అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, టేబుల్స్ ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రధానమైన కౌంటింగ్ ప్రక్రియను సిబ్బంది నిబంధనలపై పూర్తి అవగాహన తో నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, రిటర్నింగ్ అధికారులు ఎన్ .ఎస్.కె. ఖాజావలి, కె. అద్దయ్య , వై. భవానీశంకరి, ముక్కంటి, వివిధ శాఖల అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ వచ్చే ప్రతి ఒక్క ఏజెంట్ ని క్షుణ్ణంగా పరిశీలించి.. పోలీసు వారు విధులను చక్కగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 3ఏలూరు జిల్లా సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద, పరిసర ప్రాంతాలలో విధులలో నిర్వహించనున్న పోలీస్ అధికారులకు బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఐపీఎస్ గారు.కౌంటింగ్ సెంటర్ లోపలికి అనుమతులు పొందిన ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ఏ విధమైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ గాని సెల్ఫోన్లు గాని సిగరెట్లు గాని ఇతర మండే పదార్థాలను అనుమతించరాదు అనివాహనాలు నిలుపుట కొరకు కేటాయించిన ప్రదేశాలలోనే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి అనిపోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ ఇతర డిపార్ట్మెంట్ల వారితో సమన్వయంతో విధులు నిర్వహించాలి.ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం అనికౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులు అనుమతులు లేకుండా విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి వీలులేదుమోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ నియమ నిబంధనలు మీరి ప్రవర్తించిన వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు హెచ్చరించినారు.పోలీస్ అధికారులు, సిబ్బంది ఒకరికి ఒకరు సమన్వయంతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులకు తెలిపారు. సి .అర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లోని కౌంటింగ్ కేంద్రాల వద్ద, చెకింగ్ పాయింట్లలో, పార్కింగ్ ప్రదేశాలలో విధులు నిర్వహించనున్న పోలీసు అధికారులతో ఎస్పీ గారు సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా నిర్వహించవలసిన విధులు గురించి దిశ నిర్దేశం చేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కొరకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని బ్యారికేడింగ్, క్యూ లైన్ లు, క్లాక్ రూమ్ ఏర్పాటు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు పూర్తి అయినాయన్నారు. కౌంటింగ్ రోజున సి.అర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల లోపల, పరిసర ప్రాంతాలలో, పార్కింగ్ ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కౌంటింగ్ సెంటర్ కు 200 మీటర్లు బయట వాహనాలని తనిఖీ చేసి పంపాలని, 100 మీటర్లు బయట అభ్యర్థులని, ఏజెంట్లని, విధులు నిర్వహించడానికి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వారి గుర్తింపు కార్డులను పరిశీలించి లోపలికి పంపాలని, లోపలికి వచ్చిన వారిని వారికి కేటాయించిన క్యూ లైన్ ల ద్వారానే లోపలికి పంపించాలని, కౌంటింగ్ సెంటర్ లోపలికి ప్రవేశించే ద్వారం దగ్గర మరోసారి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కౌంటింగ్ కేంద్రాలలో నిబంధనలకు విరుద్ధంగా కవ్వింపు చర్యలకు, ఘర్షణలకు ఎవరైనా పాల్పడితే వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ పార్టీల అభ్యర్థులకు, ఏజెంట్లకు, ఉద్యోగస్తులకు వేరువేరుగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరికి సూచించిన ప్రదేశాలలో వారికి సంబంధించిన వాహనాలను వరుస క్రమంలో పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో విధులు నిర్వహించే పోలీస్ అదికారులు, సిబ్బంది గుంపులుగా ప్రజలు చేరకుండా చూసుకోవాలని, ఎవరైనా రోడ్ల మీదకు వస్తుంటే వెంటనే వారిని పంపించి వేయాలని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణలకు తావు లేకుండా ప్రతి ఒక్క పోలీస్ అధికారి మిగతా వారితో సమన్వయంతో పని చేసుకోవాలని తెలిపారు. ఏలూరు జిల్లాలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుంది కనుక ఏలూరు పట్టణంలో దుకాణాలు, హొటల్లు, రెస్టారెంట్ లు, ఇతర వ్యాపార సముదాయాలు, లాడ్జి లు, రిసార్ట్స్, హొటల్ , ఇతర ప్రదేశాలలో ఎవరు బస చేయడానికి అనుమతి లేదన్నారు. కౌంటింగ్ రోజు సి ఆర్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వద్దకు అనుమతి లేని వారు రావద్దని, ఒకవేళ ప్రజలు ఎవరైనా వచ్చిన వారిని అక్కడ నుండి పంపించి వేయడం జరుగుతుందని, వారు ఏలూరు పట్టణంలో ఎక్కడ ఉండడానికి కూడా వీలులేదన్నారు. కనుక వివిధ రాజకీయ పార్టీ కార్యకర్తలు, ప్రజలు సదరు విషయాన్ని గమనించి ఏలూరు పట్టణంలోకి రావద్దని, ప్రసార మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు ఎన్నికల ఫలితాలను వీక్షించవలెనని ఎస్పీ గారు ప్రజలకు సూచించారు. కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి వీలులేదని, ఇతరులను రెచ్చగొట్టే విధంగా, కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని, బాణాసంచా కాల్చరాదని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించి వ్యవహరించిన, ఘర్షణలకు, అల్లర్లకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన జిల్లా ఎస్పీ గారు..కౌంటింగ్ బందోబస్తు కొరకు ఎస్పీ ) 01 శ్రీమతి ఈ.సుప్రజా జె.డి ఆ.ను. శా, అదనపు ఎస్పీ లు 04, డిఎస్పీ 06, 28 సిఐ లు, 56 సివిల్ ఎస్ఐ లు, 04 ఎస్. పి .ఎఫ్ ఎస్ఐ లు, ఏ.అర్, అర్. ఐ లు 03 గురు, 04 గురు అర్.ఎస్. ఐలు, 1225 మంది పోలీస్ సిబ్బంది, 450 మంది సాయుధ బలగాలు, 650 సాయుధ పార్టీ, 5 గ్యాస్ పార్టీ, 2 వజ్ర, 48 ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్, 39 స్ట్రైకింగ్ ఫోర్స్, 130 పికిట్‌లు, 8 చెక్ పోస్ట్, వాటర్ కెనాన్స్, గ్యాస్ పార్టీలు, షాడో పార్టీ, బాక్స్ టైప్ కాన్వే, సోషల్ మీడియా పాయింట్, కంట్రోల్ రూమ్, డిటెన్షన్ సెంటర్, సిబ్బందిని వినియోగిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ గారు తెలియ చేసినారుఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీమతి జి స్వరూప రాణి ఎస్.బి ఇన్స్పెక్టర్లు మల్లేశ్వర రావు అది ప్రసాద్ ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు డిటిసి డిఎస్పి కే ప్రభాకర్ రావు నూజివీడు డిఎస్పి లక్ష్మయ్య జంగారెడ్డిగూడెం డీఎ పోలవరం డిఎస్పి సురేష్ కుమార్ రెడ్డి గారు ఎస్ఐ లో సిఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మల్లెపూల ట్యాక్సీ తేరా మల్లేశా..



చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటిస్తున్న చిత్రం 'ధూం ధాం'. సాయికిశోర్ మచ్చా దర్శకుడు. ఎం.ఎస్.రామ్‌కుమార్ నిర్మాత. చిత్రీకరణ పూర్తయింది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ ప్రోమోని మేకర్స్ విడుదల చేశారు. గాయని మంగ్లీ పాడుతూ, ఈ పాటలో నర్తించినట్టు సాంగ్ ప్రోమోలో తెలుస్తున్నది. 'మల్లెపూల ట్యాక్సీ తేరా మల్లేశా..' అంటూ సాగిన ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, గోపీసుందర్ స్వరపరిచారు. త్వరలో విడుదల కానున్న ఈ సినిమాలో సాయికుమార్, వెన్నెల కిశోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ, శివన్నారాయణ, బెనర్జీ, తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి మాటలు: ప్రవీణ్‌వర్మ, కెమెరా: సిద్ధార్థ్ రామస్వామి, నిర్మాణం: ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్.



# బంపరాఫర్ కొట్టేసింది

మంగళూరు సోయగం పూజా హెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు వరుసగా పరాజయం చెందడంతో రేసులో పూర్తిగా వెనకబడిపోయింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేసిందీ భామ. ఆమె కోరుకున్నట్లుగానే తమిళంలో సూర్య సరసన నటించే బంపరాఫర్‌ను దక్కించుకుంది. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. ఇది పూర్తయిన వెంటనే కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్‌లో నటించనున్నారు. సూర్య నటించబోతున్న 44వ చిత్రమిది. ఈ నెలలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఖరారు చేశారు. 'బీస్ట్' తర్వాత పూజాహెగ్డే తమిళంలో మరే చిత్రంలో నటించలేదు. సుదీర్ఘ విరామం తర్వాత అక్కడ భారీ అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ చిత్రం తప్పకుండా పూజాహెగ్డే కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందని, ఆమె తిరిగి పూర్వ వైభవాన్ని సాధిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.



# వేటపై పడి విరుచుకుతినే సింహంలా..

'పుష్ప-2' విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో మేకర్స్ వేగం పెంచారు. తాజాగా విడుదలైన 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామి' సాంగ్ ప్రేక్షకులను ఓ స్థాయిలో ఆకట్టుకుంటున్నది. ఇప్పటికే 'పుష్పరాజ్'గా రెండుమూడు స్టిల్స్ బన్నీవి విడుదల చేశారు. అలాగే, రష్మిక లుక్స్ కూడా రెండు మూడు విడుదల చేశారు. ఇక 'పుష్ప పుష్ప పుష్పరాజ్..' పాట అయితే.. రెండు తెలుగురాష్ట్రాల్లో మోత మోగిపోతున్నది. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ ఒకటి వినిపిస్తున్నది. అది 'పుష్ప-2' ఇంటర్వెల్ గురించి. భారీ యాక్షన్ సీక్వెన్స్‌గా ఈ ఇంటర్‌వెల్ సీన్‌ని ప్లాన్ చేశారట దర్శకుడు సుకుమార్. ఈ ఫైట్‌లో వేటపై పడి విరుచుకుతినే సింహంలా కనిపిస్తారట అల్లు అర్జున్. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్ కానున్నది సమాచారం. మైత్రీమూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరాలందిస్తున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 15న ఈ సినిమా విడుదల కానుంది.

# ప్రభాస్ టీం ప్రమోషనల్ స్ట్రాటజీ..
# సెలబ్రిటీ కిడ్స్‌కు కల్కి 2898 ఏడీ కానుకలు



నాగ్ అశ్విన్ దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ నటిస్తున్న సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి 2898 ఏడీ . ప్రభాస్ భైరవ పాత్రలో కనిపించనుండగా.. అతడి దోస్త్ బుజ్జి గా స్పెషల్ కారు కనిపించబోతుంది. ఈ చిత్రం జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రచార కార్యక్రమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఈ మూవీ కోసం సరికొత్తగా ప్రమోషనల్ స్ట్రాటజీని అమలు చేస్తున్నారు. ఇటీవలే మేకర్స్ సినిమాలో ప్రభాస్ స్నేహితుడు ఐదో సూపర్ హీరో బుజ్జిని పరిచయం చేశారని తెలిసిందే. మరోవైపు సినిమా విడుదలకు బుజ్జి, భైరవ యానిమేటెడ్ సిరీస్‌ను కూడా విడుదల చేశారు. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగుతోపాటు ఇతర భాషల్లో యానిమేటెడ్ సిరీస్ సందడి చేస్తోంది. తాజాగా మేకర్స్ స్టార్ కిడ్స్ కోసం కల్కి 2898 ఏడీ థీమ్‌తో డిజైన్ చేసిన వస్తువులను రెడీ చేశారు. ఈ ప్రత్యేక కానుకలను అందుకున్న వారిలో రాంచరణ్ కూతురు క్లింకారా కొణిదెల, మహేశ్ బాబు కూతురు సితార ఉన్నారు. మరికొందరు కూడా బుజ్జి టాయ్‌తోపాటు సినిమా కామిక్ బుక్‌ను మేకర్స్ నుంచి అందుకున్నారు. కల్కి 2898 ఏడీ మూవీలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, లెజెండరీ యాక్టర్లు కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశు పతి ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ టైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది.



# సాగరతీరంలో ఆటపాట

నచ్చిన కథలకి ఓకే చెబుతూ, నిజాయితీగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు అక్కినేని నాగచైతన్య. ఈ క్రమంలో విజయాలను, అపజయాలను సమానంగా అందుకుంటున్నాడు. ప్రస్తుతం ఆయన చందు మొండేటి దర్శకత్వంలో 'తండేల్' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. నిర్మాణంలో ఉన్న ఈ సినిమా డిసెంబర్ 20న విడుదల కానుంది. ఇదిలావుంటే.. 'తండేల్' నిర్మాణంలో ఉండగానే, మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు చైతు. 'విరూపాక్ష'తో వందకోట్ల విజయాన్ని అందుకున్న దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో ఆయన నటిస్తున్నారు. ఇంకా పేరు నిర్ణయించని ఈ సినిమా షూటింగ్ వైజాగ్‌లో మొదలుకానుంది. నాగచైతన్య, ఇతర ప్రధాన తారాగణంపై ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారట. అలాగే, చైతూపై ఓ స్పెషల్ సాంగ్‌ని కూడా ఈ షెడ్యూల్‌లోనే ప్లాన్ చేశారు దర్శకుడు కార్తీక్ దండు. ఇందులో చైతూ కొత్తగా కనిపిస్తారని, ఆయనకు కార్తీక్ దండు న్యూ మేకోవర్ ఇస్తున్నారని యూనిట్ సభ్యుల సమాచారం. పూజాహెగ్డే కథానాయికగా ఖరారైనట్టు వార్తలొస్తున్నాయి. శ్రీవెంకటేశ్వర సినీచిత్ర(ఎస్‌వీసీసీ) పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# అవును.. రిలేషన్‌లో ఉన్నా

తన తాజా సినిమా 'మనమే' ప్రమోషన్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బెంగళూరుభామ కృతిశెట్టి. వరుసపెట్టి టీవీ ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చేస్తున్నది. ఈ క్రమంలో ఎదురవుతున్న చిలిపి ప్రశ్నలకు కూడా తెలివిగా సమాధానాలిచ్చేస్తున్నది ఈ అందాల బేబమ్మ. 'మీరు సింగిలా? రిలేషన్‌షిప్‌లో ఉన్నారా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'నేను సింగిల్ కాదు. రిలేషన్‌లోనే ఉన్నా' అని సూటిగా సమాధానమిచ్చేసింది. 'ఎవరితో?' అనడిగితే.. 'నా పనితో.. నా పనితో రిలేషన్‌లో ఉన్నా' అంటూ నవ్వులు పూయించేసింది కృతిశెట్టి. కాబోయేవాడు ఎలావుండాలి? అనడిగితే.. 'మంచివాడై ఉండాలి. నిజాయితీపరుడై ఉండాలి. సాటివారిపై దయ కలిగినవాడై ఉండాలి' అంటూ అందంగా నవ్వేసింది. ఇంకా చెబుతూ 'నాకు డ్యాన్స్ చేయడం ఇష్టం. యాక్షన్ సినిమాలు ఇష్టం. హీరోల్లో రామ్‌చరణ్ అంటే అభిమానం. కలిసి నటించే అవకాశం వస్తే మిస్ చేసుకోను' అంటూ చెప్పుకొచ్చింది కృతిశెట్టి.

# నా జీవితంలో గుర్తుండిపోయే పాట



'పదేళ్లుగా కలిసున్న స్నేహితులందరం కలిసి పనిచేసిన సినిమా 'సత్యభామ'. కాజల్ టైటిల్‌రోల్ చేస్తుంది అనగానే సిని మాపై ఆసక్తి పెరిగింది. ఇది ఆమెకు పర్‌ఫెక్ట్ కమ్‌బ్యాక్ మూవీ. ఇందులో యాక్షన్ సీక్వెన్స్ చూస్తున్నప్పుడు బాగా ఎంజాయ్ చేశాను' అని సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల అన్నారు. కాజల్ ప్రధానపాత్రలో సుమన్ చిక్కాల దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'సత్యభామ'. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కళపల్లి నిర్మాతలు. ఈ నెల 7న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల విలేకరులతో ముచ్చటించారు. 'ఓ పోలీస్ ఆఫీసర్ ఎమోషనల్ జర్నీ ఈ సినిమా. ఇందులోని ట్విస్ట్‌లు, టర్న్‌లు ఊహించని రీతిలో ఉంటాయి. యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ డూప్ లేకుండా చేసింది కాజల్. ఆమెలోని స్పిరిట్ చూసి ప్రేరణ పొంది మ్యూజిక్ అందించాను. థ్రిల్లర్, యాక్షన్ సినిమాలను ఇష్టపడే వాళ్లకు 'సత్యభామ' బాగా నచ్చుతుంది' అన్నారు శ్రీచరణ్ పాకాల. 'ఇందులో మొత్తం అయిదు పాటలు ఉంటాయి. కాజల్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో వచ్చే 'వెతుకు వెతుకు..' సాంగ్‌ని కీరవాణి ఆలపించారు. నా లైఫ్‌లో గుర్తుండిపోయే పాట ఇది. అలాగే.. కాజల్, నవీన్‌పై తీసిన 'కళ్లారా చూశాలే..' సాంగ్ యూత్‌ని విశేషంగా అలరిస్తుంది' అని తెలిపారు.